# భావనోపనిషత్తు / శ్రీచక్రోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

నూటఎనిమిది ఉపనిషత్తులలో ఈ భావనోపనిషత్తు ఎనభైమూడవ ఉపనిషత్తు. నూటఎనిమిది ఉపనిషత్తులూ నాలుగువేదశాఖలలోని ఏదో ఒక వేదంలోని శాఖకు చెందినవై ఉంటాయి అన్న విషయం తెలిసినదే కాగా ఈ భావనోపనిషత్తు అధర్వణ వేదానికి సంబంధించినదిగా తెలుస్తున్నది. ఉపనిషత్తులలో కొన్ని వైష్ణవములు, కొన్ని శాక్తములు, కొన్ని శైవములు, మరికొన్ని గాణాపత్యములుగా విభజించబడినాయి. వైష్ణవోపనిషత్తులలో నృసింహ తాపిన్యుపనిషత్, హయగ్రీవో పనిషత్, రామ తాపిన్యుపనిషత్, వాసుదేవోపనిషత్ మొదలైనవి భాగములు. రుద్రోపనిషత్తు, కాలాగ్ని రుద్రోపనిషత్ మొదలైనవి శైవానికి చెందినవి. ఇక త్రిపురోపనిషత్తు, త్రిపుర తాపిన్యుపనిషత్తు, దేవ్యుపనిషత్తు, బహ్వృచోపనిషత్తు, సరస్వతీ రహస్యోపనిషత్తు మొదలైనవి శాక్తోపనిషత్తులుగా పరిగణింపబడతాయి. ప్రస్తుతం చర్చించబడుతున్న ఈ భావనోపనిషత్తు కూడా శాక్తానికి సంబంధించినది.

**భావనోపనిషత్తు – శక్తివిషయకము**

భావనోపనిషత్తు అధర్వణవేదానికి సంబంధించినది. శ్రీచక్రోపనిషత్తు అని కూడా అనబడుతుంది. ఇందులో శరీరాన్ని శ్రీచక్రంగా భావనచేసి, ఆ శ్రీచక్రవిద్యలో ఉన్న సంకల్పాలు, కల్పతరువులు మొదలైనవన్నీ శాక్తమత పరంగా చెప్పబడిన అర్థాలన్నీ శారీరతత్వాత్మకంగా భావించి, ఆంతరంగిక విచారణ ద్వారా శ్రీచక్రోపాసన చేసి పరదేవతయొక్క ఆత్మైక్యస్థితిని పొందే శుద్ధశాక్తాద్వైతంయొక్క తాత్పర్యం ఈ భావనోపనిషత్తుద్వారా తెలుస్తుంది. ఉపనిషత్తు మొదటిలోనే శ్రీచక్రోపాస్యదేవత అయిన

శ్రీమాతయొక్క జగత్కారణత్వం ప్రకటితమౌతుంది. **“ఓం శ్రీ గురుః సర్వకారణ భూతా శక్తిః”** అన్న వాక్యంద్వారా శక్తియే ఈ సమస్తవిశ్వము సచేతనంగా పనిచేస్తున్న విషయాన్ని తెలుపుతున్నదీ వాక్యం. అటువంటి శక్తివల్లనే ప్రాణులకు తొమ్మిదిరంధ్రాలు ద్వారంగాను దేహమేర్పడిందని **“తేన నవరంధ్రరూపో దేహః”** అన్న తరువాతి వాక్యం చెబుతున్నది. ఆ నవరంధ్రాలరూపంలో ఉండే శరీరంలో ఉన్న తొమ్మిది చక్రాలలోనూ తొమ్మిది శక్తులను ఆవాహనం చేసి, ధ్యానించి, ప్రపంచాన్ని నియంత్రించే సర్వశక్తులూ ఈ తొమ్మిది శక్తులలోనే ఉన్నట్లు, ఆ తొమ్మిదిశక్తులు తన శరీరంలోనే ఉన్నట్టు భావించుటచేత, తన శరీరమే సర్వశక్తులకూ నిలయమని గ్రహించి శ్రీచక్రారాధకుడు సాధనను కొనసాగించాలి.

**నవరంధ్రములు – నవశక్తిమంత్రములు**

నవచక్రములు ఇంతకు మునుపు సాధకుడు నవరుద్ర సంరక్షితమైన తన శరీరంలోనే శక్తిస్వరూపిణి యొక్క సంకేతాలైన తొమ్మిది విధముల శక్తిముద్రలతో నవశక్తులను నవవిధములైన చక్రములయందు ఆవాహన చెయ్యవలసి ఉంటుంది. సాధారణంగా అందరికి తెలిసిన శరీరంలోని చక్రాలు ఏడు. అవి.1.మూలాధారచక్రం 2.స్వాధిష్ఠానచక్రం 3.మణిపూరచక్రం 4.అనాహతచక్రం 5.విశుద్ధచక్రం 6.ఆజ్ఞాచక్రం 7.సహస్రారచక్రం అనేవి. కానీ ఈ ఏడు చక్రాలేకాక మరో రెండుచక్రాలుంటాయి మనశరీరంలో. అవి అధస్సహస్రారచక్రం, లాలనచక్రం అనేవి వీటిలో అధస్సహస్రార చక్రం మన శరీరంలో అధోభాగంలో ఉండే మూలాధారచక్రానికి క్రిందిభాగంలో ఉంటుంది. ఇక లాలనచక్రం అనేది ముఖభాగంలోని కొండనాలుక ఉండేచోట ఉంటుంది. ఇక తొమ్మిది ముద్రాశక్తులు ఏవి అనగా 1.సర్వసంక్షోభిణి 2.సర్వవిద్రావిణి 3.సర్వాకర్షిణి 4.సర్వవశంకరి 5. సర్వోన్మాదిని 6.సర్వమహాంకుశా 7.సర్వఖేచరి 8. సర్వబీజ 9. సర్వయోని అనబడే తొమ్మిది ముద్రాశక్తులు మన శరీరంలో నెలకోని

ఉన్నాయి. ఈ తొమ్మిది చక్రాధిదేవతల సమిష్టిరూపమే పదవదైనటువంటి సర్వత్ర ఖండ అనబడే ముద్రాశక్తి. సాధకుడు ఈ పదవశక్తిమీద దృష్టిని నిలపాలి. దీనిని తనలోని తొమ్మిదిచక్రాల సమిష్టిరూపంగా భావించి ధ్యానం చేయాలి.

## శరీరము – శ్రీచక్రము ప్రకృతి

సమస్తవిశ్వమూ లఘువు చిన్నది అయి ఉండగా కేవలం ఆత్మయే అంతటికీ పెద్దది, ముఖ్యమైనది కావున అటువంటి ఆత్మశక్తియే అన్నివిధాలైన శక్తిసంపదలకు కారణభూతముగావున ఆ శక్తే గురువుగా ఇక్కడ చెప్పబడుతోంది. అటువంటి గురువైన ఆత్మశక్తిచేతనే నవరంధ్రాలతోకూడి ఈ భౌతికశరీరం నిర్మించబడి జీవిస్తోంది. చైతన్యవంతంగా ఉండగలుగుతున్నది. ఈ జగద్రచనంతా తనయొక్క శక్తిసంపదగా కలిగియున్న శ్రీచక్రము నవశక్తులరూపంగా ప్రవర్తమానం అవుతున్నది. అటువంటి ఆదిశక్తిస్వరూపిణియే శ్రీచక్రదేవి. ఆమెయే తనకు చెందిన రూపాలలోని ఒకటైన వారాహీదేవి తండ్రిగానూ, మరోరూపమైన కురుకుల్లాదేవి తల్లిగానూ వర్ణించబడుతోంది భావనోపనిషత్తులో. వీటిలో వారాహీశబ్దం వరాహపదం నుండి ఉత్తత్తి ఐనట్టు తేలికగా అర్థం ఔతున్నా, రెండో శబ్దం అయిన కురుకుల్లా అనేపదం మాత్రం అపరిచితంగానూ, విచిత్రంగానూ తోస్తుంది. ఈ శబ్దం యొక్క నిష్పత్తి ఇలా ఉంది కురుకుల్లాలోని కురు–కు–లా అని మూడు భాగాలుగా విభజించబడి, మూడు ధాతువులనుండి ఆ మూడింటికీ అర్థాన్ని చెప్పడం జరిగింది. అవి 1. కురు అనే పదం కృన్తతేః అనే ధాతువునుండి 2. కు అనే శబ్దం కుష్ణతేః అనే ధాతువునుండి 3. లా అనే పదం లాతి గృహ్ణాతి అనే ధాతువుల ఉత్పత్తి ఐనట్టు తెలుస్తోంది. వీటి అర్థాలను గమనిస్తే కురు = కృన్తతి కత్తిరించు లేక నరుకు అనే అర్థాన్ని ఆధారం చేసుకుని కురు అనేపదం ఏర్పడినట్టు, రెండవదైన కు = కుష్ణతే – మర్దించు లేదా పిసుకు అనే అర్థం ఆధారంగా ఏర్పడినట్టు, మూడవది లా ఆదానే గ్రహణే= ఇచ్చుట తీసుకొనుట అనే అర్థం ఆధారంగా ఏర్పడినట్టు వ్యాఖ్యానాలు చెబుతున్నాయి. మొత్తంగా చూసినట్లైతే కురుకుల్లా అనే పదానికి దుష్టులను తెగనరికేది, తొక్కి పిసికి దునుమాడేది, భక్తులు సమర్పించే ఆహుతులను, బలులను తాను తీసుకుని

కోరిన ఫలాలను ఇచ్చేది అను అర్థాన్ని చెప్పుకోవచ్చును. సాధకుడు తనదేహంలో ఆవాహన చేసుకున్న శ్రీచక్రంలో ఉన్న శక్తిమాతృకలలో మరో అవతారం "**భేరుండాదేవి**". ఈవిడ శ్రీచక్రంలో తొమ్మిదవ ఆవరణంలో ప్రాకారం నాలుగవ దేవతాస్వరూపిణి. చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థకామమోక్షాలనే తరంగాలను తనయందు కలిగిన దేవిగా వర్ణించబడుతుంది. పురుషార్థాలనే కరటాలంతో కూడిన అనంతసాగరస్వరూపిణి అన్నమాట. సాధకుడి శరీరమే నవరత్నాల ద్వీపంగా వర్ణించబడింది. పంచప్రాణాలు + అంతరంగ చతుష్ఠయము = 9 అలాగే సుఖ-దుఃఖ-ఇచ్ఛా-ద్వేష-జ్ఞాన-ప్రయత్న-ధర్మ-అధర్మ-సంస్కారములనే తొమ్మిది ఆత్మగుణాలను కూడా కలిగి ఉంటుంది సాధకుడి శరీరము.

**శరీరము- రుచులు – ఋతువులు - అష్టసిద్ధులకు నెలవు**

సాధకుడి శరీరం - చర్మం – కొవ్వు – ఎముకలు రక్తం – మాంసము మజ్జ శ్లేష్మం అనే సప్తధాతువుల మిశ్రమంగా నిర్మితమైనది. ఇందులో ఉద్భవించే అనేక విషయాలపై కలిగే సంకల్పాల వరుస కల్పవృక్షమట. అటువంటి అనేక కల్పవృక్షములు గుంపులు గుంపులుగా కలిగిన ఉద్యానవనమట సాధకుడి దేహము. ఈ దేహం ద్వారా సేవించబడే ఆరు రుచులైన మధుర- ఆమ్ల- తిక్త-కటు-కషాయ-లవణములు వసంతము మొదలైన ఆరు ఋతువులట, ఆయా సందర్భాలలో శరీరంలో కలిగే శృంగార-వీర-కరుణ-అద్భుత-హాస్య-రౌద్ర –శాంత-భయానక- బీభత్సములనబడే నవరసములు. అణిమ-మహిమ మొదలైనవి అష్టసిద్ధులట.

**శరీరము, వాయువులు, అగ్నులు**

ఈ శరీరం సక్రమంగా పనిచేయడానికి శరీరంతో పదిరకాలైన శరీరాంతర్గత వాయువులు, పదిరకాలైన శరీరాంతర్గతములైన అగ్నులు, ఏర్పాటు చేయబడ్డాయి. అవి ప్రాణ- అపాన- వ్యాన- ఉదాన- సమాన- నాగ- కూర్మ - కృకర- దేవదత్త ధనంజయములనే వాయువులు పది. వీటి సర్వసిద్ధి ప్రదమొదలైన బహిర్దశాగార

దేవతలు నియంత్రిస్తూ ఉపాసించబడుతున్నారు. ఈ పదిరకాలైన వాయువులతో ప్రాణ, అపానములనే రెండు వాయువుల ద్వారా పదిరకాల అగ్నులు శరీరంలో పలురకాల బాధ్యతలను నిర్వర్తిస్తాయి ప్రాణవాయువునుండి రేచక–పూరక– శోషక–దాహక – ప్లావకాలనే అగ్నులు ఖాళీ చేయడం పూరించడం ఇంకింపచేయడం కాల్చడం తేల్చడం అనే ఐదు పనులు చేస్తాయి. అపానవాయువు ఒత్తిడివల్ల క్షారక–ఉద్గారక–క్షోభక– మోహక–జృంభకములనే అగ్నులు, ఆకలి – తేనుపు–కలత మైకం ఆవులింతలను కలిగించి వాటి ధర్మాలను నిర్వర్తిస్తాయి. ఈ పదిరకాల అగ్నులను నియంత్రించేందుకై పదిమంది అంతర్ధశారశక్తులు ఉపాసించబడుతున్నారు.

ఉపసంహారం

సమస్త ప్రపంచాన్ని కాలమును, తన్మాత్రలను తన శరీరంలో భావించి, శ్రీచక్రంలో ఇంతటినీ ఆవాహన చేసి ఆత్మశక్తిస్వరూపిణి అయిన పరదేవతను భావనా రూపకంగా ఆరాధించడమే ఈ భావనోపనిషత్తు యొక్క తాత్పర్యం. బాహ్యారాధన సులభమ్. ఎదురుగా కనిపించే దేవతను ఆరాధించుట మనస్సుకు తేలికైన పని. గురి కుదురుతుంది కనుక. కానీ మనస్సులో సృష్టినంతటినీ శక్తిస్వరూపిణి యొక్క పలు అవతారాలను భావించే భావనారాధన అత్యంత కఠినమైనది. మనస్సు నిర్దిష్టమైన లక్ష్యం పై స్థిరంగా నిలవదు కనుక, అటువంటి కఠినమైన ఉపాసనను ఉపదేశిస్తుంది భావనోపనిషత్తు లేక శ్రీచక్రోపనిషత్తు.

స్వస్తి

# భావనోపనిషత్

# (అథవా)

# శ్రీచక్రోపనిషత్

శ్లో. స్వావిద్యాపదతత్కార్యం శ్రీచక్రోపరి భాసురం ।
బిందురూపశివాకారం రామచంద్రపదం భజే ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యోఽరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ భావనోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం ..**

ఆత్మానమఖండమండలాకారమవృత్య సకలబ్రహ్మాండమండలం స్వప్రకాశం ధ్యాయేత్. ఓం శ్రీగురుః సర్వకారణభూతా శక్తిః. తేన నవరంధ్రరూపో దేహః. నవశక్తిరూపం శ్రీచక్రం. వారాహీ పితృరూపా. కురుకుల్లా బలిదేవతా మాతా. పురుషార్థాః సాగరాః. దేహో నవరత్నద్వీపః. ఆధార నవకముద్రాః శక్తయః. త్వగాదిసప్తధాతుభిరనేకైః సంయుక్తాః సంకల్పాః కల్పతరవః. తేజః కల్పకోద్యానం. రసనయా భావ్యమానా మధురామ్లతిక్తకటుకషాయలవణభేదాః షడ్రసాః షడృతవః క్రియాశక్తిః పీఠం. కుండలినీ జ్ఞానశక్తిర్గృహం. ఇచ్ఛాశక్తిర్మహాత్రిపురసుందరీ. జ్ఞాతా హోతా జ్ఞానమగ్నిః (జ్ఞానమర్ఘ్యం) జ్ఞేయం హవిః. జ్ఞాతృజ్ఞానజ్ఞేయానామభేదభావనం శ్రీచక్రపూజనం.

నియతిసహితాః శృంగారాదయో నవ రసా అణిమాదయః. కామక్రోధలోభమోహమద మాత్సర్యపుణ్యపాపమయా బ్రాహ్మ్యాద్యష్టశక్తయః. పృథివ్యప్తేజోవాయ్వాకాశ శ్రోత్రత్వక్ చక్షుర్జిహ్వా ఘ్రాణవాక్పాణిపాదపాయూపస్థమనోవికారాః (కామాకర్షిణ్యాది) షోడష శక్తయః. వచనాదానగమనవిసర్గానందహానో(పాదానో)పేక్షా(ఖ్య) బుద్ధయోఽనంగ కుసుమాదిశక్తయోఽష్టౌ. అలంబుసాకుహూర్విశ్వోదరీ వరుణా హస్తిజిహ్వా యశస్వతి అశ్వినీ గాంధారీపూషా శంఖినీ సరస్వతీడా పింగలా సుషుమ్నా చేతి చతుర్దశ నాడ్యః. సర్వసంక్షోభిణ్యాదిచతుర్దశారగా దేవతాః. ప్రాణాపానవ్యానోదానసమాననాగకూర్మ కృకరదేవదత్త ధనంజయా ఇతి దశ వాయవః. సర్వసిద్ధిప్రదా దేవ్యో బహిర్దశారగా దేవతాః. ఏతద్వాయుదశకసంసర్గోపాధిభేధేన రేచకపూరకశోషకదాహప్లావకా (రేచకః పాచకః శోషకో దాహకః ప్లావకా ఇతి) ప్రాణముఖ్యత్వేన పంచవిధోఽస్తి (జఠరాగ్నిర్భవతి). క్షారకో దారకః క్షోభకో మోహకో జృంభక ఇత్యపాలనముఖ్యత్వేన పంచవిధోఽస్తి. తేన మనుష్యాణాం మోహకో దాహకో (నాగప్రాధాన్యేన పంచబిధాస్తే మనుష్యాణాం దేహగా) భక్ష్యభోజ్యశోష్యలేహ్యపేయాత్మకం చతుర్విధమన్నం (పంచవిధమన్నం) పాచయతి. ఏతా దశ వహ్నికలాః సర్వజ్ఞత్వాద్యంతర్దశారగా దేవతాః. శీతోష్ణసుఖదుఃఖేచ్ఛా సత్త్వరజస్తమోగుణా వశిన్యాదిశక్తయోఽష్టౌ. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాః పంచతన్మాత్రాః పంచపుష్పబాణా మన ఇక్షుధనుః. వశ్యో వాణో రాగః పాశః. ద్వేషోఽఙ్కుశః. అవ్యక్తమహత్తత్త్వమహదహంకార ఇతి కామేశ్వరీ–వజ్రేశ్వరీ–భగమాలిన్యోఽన్తస్త్రికోణాగ్రగా దేవతాః. (నిరుపాధికసంవిదేవకామేశ్వర. సదానందపూర్ణ స్వాత్మైవ పరదేవతా లలితా. లౌహిత్యమేతస్య సర్వస్య విమర్శ. అనన్యచిత్తత్వేన చ సిద్ధిః. భావనాయాః క్రియా ఉపచరః. అహం త్వమస్తి నాస్తి కర్తవ్యం అకర్తవ్యముపాసితవ్యమితి వికల్పానామాత్మని విలాపనం హోమః. భవనా విషయాణాం అభేదభవనా తర్పణం) పంచదశతిథిరూపేణ కాలస్య పరిణామావలోకనస్థితిః

పంచదశనిత్యాః. శ్రద్ధానురూపాధీర్దేవతా. తయోః కామేశ్వరీ సదానందఘనా పరిపూర్ణస్వాత్మైక్యరూపా దేవతా. సలిలమితి లౌహిత్యకారణం సత్త్వం. కర్తవ్యమకర్తవ్యమితి భావనాయుక్త ఉపచారః. అస్తి నాస్తీతి కర్తవ్యతానూపచారః. బాహ్యాభ్యంతఃకరణానాం రూపగ్రహణయోగ్యతాస్త్విత్యావాహనం. తస్య బాహ్యాభ్యంతః కరణానామేకరూపవిషయ గ్రహణమాసనం. రక్తశుక్లపదైకీకరణం పాద్యం. ఉజ్జ్వల దామోదానందాసన దానమర్ఘ్యం. స్వచ్ఛం స్వతఃసిద్ధమిత్యాచమనీయం. చిచ్చంద్ర మయీతి సర్వాంగస్రవణం స్నానం. చిదగ్నిస్వరూపపరమా నందశక్తిస్ఫురణం వస్త్రం. ప్రత్యేకం సప్తవింశతి ధాభిన్నత్వేనేచ్ఛాజ్ఞాన క్రియాత్మకబ్రహ్మగ్రంథిమద్ర సతంతు బ్రహ్మనాడీ బ్రహ్మసూత్రం. స్వవ్యతిరిక్తవస్తుసంగరహితస్మరణాం విభూషణం. సచ్చిత్ సుఖపరిపూర్ణతాస్మరణం గంధః. సమస్తవిషయాణాం మనసః స్థైర్యేణాను సంధానం కుసుమం. తేషామేవ సర్వదా స్వీకరణం ధూపః. పవనావచ్ఛిన్నోర్ధ్వజ్వలన సచ్చిదుల్కాకాశదేహోదీపః. సమస్తయాతాయాతవర్జ్యం నైవేద్యం. అవస్థాత్రయాణాం ఏకీకరణం తాంబూలం. మూలాధారాదాబ్రహ్మరంధ్ర పర్యంతం బ్రహ్మరంధ్రాత్ ఆమూలాధారపర్యంతం గతాగతరూపేణ ప్రాదక్షిణ్యం. తుర్యావస్థా నమస్కారః. దేహ శూన్యప్రమాతృతానిమజ్జనం బలిహరణం. సత్యమస్తికర్తవ్యమ కర్తవ్యమౌదాసీన్య నిత్యాత్మవిలాపనం హోమః. స్వయం తత్పాదుకానిమజ్జనం పరిపూర్ణధ్యానం. ఏవం ముహూర్తత్రయం (ముహూర్తద్వితయం ముహూర్తమాత్రం వా) భావనాపరో జీవన్ముక్తో భవతి(స ఏవ శివయోగీతి గద్యతే. ఆదిమతేనాంతశ్చక్రభావనాః.) తస్య దేవతాత్మైక్యసిద్ధిః. చింతితకార్యాణ్యయత్నేన సిద్ధ్యంతి. స ఏవ శివయోగీతి కథ్యతే. కాదిహాదిమతోక్తేన భావనా ప్రతిపాదితా. జీవన్ముక్తో భవతి. య ఏవం వేద. ఇత్యుపనిషత్ ॥ (సోఽథర్వశిరోఽధీతే.)

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా  భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాం□సస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యోఽరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యథర్వణవేదే భావనోపనిషత్సమాప్తః**